

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

కరీంనగర్‌లో కాపుల మధ్యే త్రిముఖ పోరు...!

- బీఆర్ఎస్ నుంచి గంగుల కమలాకర్
- బీజేపీ నుంచి బండి సంజయ్
- కాంగ్రెస్ నుంచి పురమళ్ల శ్రీనివాస్
- రసవత్తరంగా మారిన రాజకీయం

8లో...



గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

3లో...

దోపిడీ రహిత సమాజం కమ్యూనిస్టులతోనే సాధ్యం

అక్టోబర్ విప్లవ దినోత్సవ సదస్సులో సీపీఎం సీనియర్ నాయకుడు ఎన్.బిక్షపతి



6లో...

50 ఏళ్లలో తెలంగాణను ముంచింది కాంగ్రెస్సే






- కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ధరణిని రద్దు చేస్తామంటున్నారు
- ధరణిని రద్దు చేస్తే మళ్లీ దళారులదే రాజ్యం
- పదేళ్లలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి
- ప్రజలు పార్టీల వైఖరిని అర్థం చేసుకొని ఓటేయండి
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ రద్దు అవుతాయి
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

నవ తెలంగాణ -పెద్దపల్లి/మంథని :

గత 50 ఏళ్ల కాలంలో తెలంగాణను ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పదేళ్ల కాలంలో మనం ప్రవేశపెట్టుకున్న సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయని ప్రజలను హెచ్చరించారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని మంథని, పెద్దపల్లి నియోజవర్గాల్లో పార్టీ అభ్యర్థుల ప్రచారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. సాయంత్రం ఐదు గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజీ ఆవరణంలో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. మన దేశం ఇంకా పరిణితి చెందలేదని పరిణితి చెందిన దేశాలన్నీ ఇప్పటికే అభివద్ధి చెందాయని తెలిపారు. పరనితి చెందని కారణంగా మన దేశం ఇంకా వెనుకబడి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో గత 70 ఏళ్ల కాలంలో 50 ఏళ్లుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నదని కాంగ్రెస్ విధానాల కారణంగా దేశం వెనుకబడిపోయిందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఈ పది ఏళ్ల కాలంలో దేశంలో

వివరాలు 2 లో...

అలుపెరగని బాటసారులు



మూడుసార్లు ఓటమి ఎదురైనా మళ్లీ ఎన్నికలబరిలో దిగిన అభ్యర్థులు

- 'ఒక్క ఛాన్స్.. ప్లీజ్!' అంటూ గడపగడపకూ ప్రచారం
- ప్రత్యర్థులు బలవంతులైనా.. ఎలాగైనా ఢీకొడతామంటూ ధీమా
- స్వల్ప ఓట్లతోనే వెనుకంజలో ఉన్నవారు ఒకరిద్దరయితే...
- రెండు, మూడుస్థానంలో నిలిచిన వారు మరికొందరు..
- జనంలో సానుభూతి, అదృష్టంపైనే మెండుగా నమ్మకం
- వేములవాడలో ఆదిశ్రీనివాస్ ఫైట్.. ఆల్‌టైం రికార్డయితే..
- అక్కడ ప్రత్యర్థికూడా వరుస ఓటమి చెందిన నాయకుడే...

ఒక్కసారి ఓటమిపాలైతేనే.. మళ్లీ బరిలో నిలిచేందుకు సహసించని రాజకీయ నేతలెందరినో చూసి ఉంటారు. టిక్కెట్ రాక కొందరైతే.. వచ్చే అవకాశమున్నా.. రాజకీయాలకు దూరమైన వారినీ చూసుంటారు. కానీ ఒక్కటి కాదు.. రెండు కాదు.. మూడుసార్లు.. ఐదేండ్లకోమారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 'ఒక్కఛాన్స్‌ప్లీజ్!' అంటూ ఓటర్లను వేడుకుంటున్నారు. కొందరు స్వల్ప ఓట్లతోనే ఓటమి చవిచూసినవారుంటే.. మరికొందరు రెండు, మూడోస్థానాల్లో నిలిచివారూ ఉన్నారు. ఇప్పుడు వీరంతా మళ్లీ ఎన్నికల బరిలోకి దిగగా.. ప్రత్యర్థులు ప్రస్తుతం అంగ, ఆర్థికబలమున్న వారే కావడంతో జనంలో సానుభూతి, అదృష్టంపైనే గెలుపును పరీక్షించుకుంటున్నారు. అలా అలుపెరగనిరాజకీయ బాటసారులుగా రంగంలోకి దిగిన నేతలపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం...

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

వేముల‌వాడలో అభ్యర్థులిద్దరిదీ అలుపెరగని పోరాటమే!



వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీలోకి దిగిన ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నుంచి పోటీలో ఉన్న చలిమెడ లక్ష్మీనర్సింహరావు ఇద్దరిదీ గెలుపు కోసం అలుపెరగని పోరాటమే చేశారు. ఇందులో ఆది శ్రీనివాస్ విషయానికొస్తే 2009నుంచి గెలుపు కోసం పోరాడుతూనే ఉన్నారు. అప్పుడు టీడీపీ నుంచి పోటీ చేసిన చెన్నమనేని రమేష్‌బాబుపై కాంగ్రెస్ నుంచి పోటీ చేసి కేవలం 1821ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. 2010లో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో అప్పటి టీఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజీనామాతో వచ్చిన ఉప ఎన్నికలో తిరిగి చెన్నమనేనిపై మళ్లీ ఓడిపోయారు. 2014లో

వివరాలు 2 లో...





బీజేపీ అభ్యర్థులు ఖరారు

- వేములవాడలో తుల ఉమకు, హుస్నాబాద్‌లో బొమ్మ శ్రీరాంచక్రవర్తికి టిక్కెట్లు..

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ మూడో విడత అభ్యర్థుల జాబితాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మిగిలిన పోయిన రెండు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేశారు. వేములవాడ స్థానంలో తుల ఉమకు, హుస్నాబాద్ సెగ్మెంట్ నుంచి బొమ్మ శ్రీరాం వెంకటేశ్వర్ల అభ్యర్థిత్వాన్ని ఓకే చేశారు. ఇప్పటికే ప్రచారరథాలను తమ నియోజకవర్గాల్లో తిప్పుతున్న ఇరువురు అభ్యర్థులు నేటి నుంచి ప్రచారంలోనూ దిగనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాగా ఉన్నప్పుడు టీఆర్ఎస్ నుంచి జడ్పీ చైర్‌పర్సన్‌గా పని చేసిన తుల అనంతర పరిణామాల్లో ఆ పార్టీని వీడిన ఈటల రాజేందర్ బాటలోనే బీజేపీలో చేరారు. అయితే ఈ ఎన్నికల్లో వేములవాడ టిక్కెట్ హామీపైనే కమలం పార్టీలో చేరిన ఆమెకు మొదట్నుంచీ ఈటల రాజేందర్ సపోర్ట్ ఉంటోంది. ఈ క్రమంలో బీజేపీ నుంచి చెన్నమనేని విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావు పేరు తెరమీదకు వచ్చిన నేపథ్యంలో తుల ఉమకు టిక్కెట్ కష్టమేనన్న సంకేతాలు వెలువడ్డాయి. అయినప్పటికీ ఈటల రాజేందర్ పార్టీ అధిష్టానం వద్ద తన మద్దతుదారుకు టిక్కెట్ ఇప్పించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించి ఉమ పేరు ఖరారైంది. మరోవైపు హుస్నాబాద్‌లో కూడా ఎంపీ బండి సంజయ్ సహకారంతో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన సీనియర్ నేత బొమ్మ వెంకన్న కుమారుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి పేరునే ఫైనల్ చేసింది. ఏదేమైనా అటు ఈటల, ఇటు బండి సంజయ్ చేరో ఒక స్థానంలో తమ మద్దతుదారుల అభ్యర్థిత్వాలను ఖరారు చేయించుకున్నారన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది.

విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్ : విద్యార్థులకు అన్ని వసతులను కల్పించాలని, వారి అభివృద్ధే ధ్యేయంగా ప్రధాన లక్ష్యంగా ముందుకు కొనసాగి ఉత్తమంగా వ్యవహరించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థి చేసిన నమూన ఎన్‌సీఎస్సీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సైన్స్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. నూతన ఆవిష్కరణలకు బీజం వేస్తుందన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో నిర్వహింపబడిన జిల్లా స్థాయి ఎన్‌సీఎస్సీ పోటీలలో పాఠశాలకు చెందిన టి.హార్షవర్ధన్ 9వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనతో త్వరలో నిర్వహింపడే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన సందర్భంగా విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి శుభాభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోను విశేష ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థికి ప్రశంసా పత్రం అందిస్తున్న నరేందర్ రెడ్డి

కంప్యూటర్ కోర్సులలో శిక్షణ, ఉపాధి

నవతెలంగాణ-కరీంనగర్ : స్పెస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ 'సంకల్ప్ ఉద్యోగ స్వయం ఉపాధి శిక్షణ పథకం 2023'లో భాగంగా సుమారు 200 అభ్యర్థులకు డీసీఏ, పీజీడీసీఏ, ఎంఎస్ ఆఫీస్, ట్యాలీ ప్రైమ్, ఫోటోషాప్, జావా, పైథాన్, ఆడియో, వీడియో ఎడిటింగ్ కోర్సులలో అతి తక్కువ ఫీజులతో శిక్షణ ఇచ్చి శిక్షణ తర్వాత 8,000-20,000 జీతంతో ఉద్యోగాలు కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వేణు తెలిపారు. శిక్షణకు ఎస్సెస్సీ/ఇంటర్/డిగ్రీ ఈనెల 8,9వ తేదీలలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరై అడ్మిషన్ పొందవచ్చు అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9030124777 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో సత్తా చాటిన పారమిత విద్యార్థులు


విద్యార్థికి ప్రశంసా పత్రం అందిస్తున్న నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్ : జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీలకు నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల, పారమిత హెరిటేజ్ పాఠశాల నుంచి 2 ప్రాజెక్టులు అర్హత సాధించాయని పాఠశాలల డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. జులై 10వ తేదీన కరీంనగర్ పట్టణంలోని సాయి మానేరు పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ ప్రదర్శనకు జిల్లాలోని పలు పాఠశాలల నుంచి 97 ప్రాజెక్టులు పాల్గొనగా పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న డి.శివచరణ్ రెడ్డి, బి.గౌరీష్, 6వ తరగతి చదువుతున్న కె.ఋగ్వేద్ లు రూపొందించిన 'వెండర్స్ ఫ్రెండ్లీ వెజిటేబుల్ కార్ట్', పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సీహెచ్.శాన్వీ ప్రియ, సుప్రీతి చౌహాన్ లావిధ్య లు రూపొందించిన 'మక్క ఉత్పత్తిని పెంపొందించే విధానాలు' అనే పేరుతో ప్రదర్శించిన 2 ప్రాజెక్టులు డిసెంబర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, రస్మిత, అనుకర్ రావు, వినోద రావు, యుపీఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, రితేష్ మహత, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, గైడ్ టీచర్స్ శ్రీనాథ్, అంజన్ కుమార్, లలిత్ మోహన్ సాహు, భరత్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే బతుకంతా చీకటే

మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-కరీంనగర్ : కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే మన బతుకులు చీకటేనని, మళ్లీ పాత కష్టాలే చూడాల్సి వస్తుందని బీఆర్ఎస్ కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం నగరం లోని 40, 22, 23వ డివిజన్ వావిలాలపల్లి సుభాష్ నగర్, ఆదర్శ నగర్ లలో గంగుల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటెయ్యాలన్నారు. ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు భూమా గౌడ్, గంట కళ్యాణి- శ్రీనివాస్, హర్ష కిరణ్మయి-మల్లేశం, మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి తదితరులున్నారు.

50 ఏళ్లలో తెలంగాణను ముంచింది కాంగ్రెస్సే



(మొదటి పేజీ తరువాయి)

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివద్ధి చేసుకున్నామని తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. అదేవిధంగా దేశంలోనే ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం రైతు బంధం పథకం ప్రవేశపెట్టి పెట్టుబడి డబ్బులు ఇస్తున్నామని రైతులకు రైతు భీమా పథకాన్ని ప్రవేశపెడుతున్న మని తెలిపారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ చెబుతున్నారని అన్నారు. ధరణి గనుక రద్దు అయితే రాష్ట్రంలో మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 24 గంటల ఉచిత కరెంటు రైతులకు రైతుబంధు పథకం దళితులకు దళిత బంధు పథకం ధరణి వంటి పథకాలన్నీ రద్దయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న విధంగా దళితుల అభివద్ధి కోసం దళిత బంధు ప్రవేశపెట్టిన అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు వజ్రాయుధం లాంటిది ఓటు అని అన్నారు. అటువంటి ఓటును జాగ్రత్తగా ఆలోచించి వేయాలని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలో దాసరి మనోహర్ రెడ్డి చాలా మంచి వ్యక్తి అని ఆయన ఎప్పుడూ కూడా తన నియోజకవర్గంలోని అభివద్ధి పనుల గురించి నా దగ్గరికి వస్తారు.తప్ప వ్యక్తిగత పనుల కోసం ఎప్పుడు రాలేదని తెలిపారు. అటువంటి వ్యక్తిని మూడోసారి కూడా లక్ష మెజార్టీతో గెలిపిస్తే దాసరి మనోహర్ రెడ్డి కోరిన అన్ని రకాల పనులను అధికారంలోకి వచ్చిన తర్వాత చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలో శాసనమండలి చీఫ్ విఫ్ భాను ప్రసాద్ రావు పార్లమెంటు సభ్యుడు వెంకటేష్ నేత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ రవీందర్ సింగ్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామోదర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొన్నారు.

బీసీ బిడ్డ పుట్ట మధును కాపాడుకోవాలే
మంథని సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే మంథని అభివృద్ధికి వెయ్యి కోట్లతో ప్రత్యేక నిధి కేటాయిస్తానని, ఆ నిధులతో మంథనిని అన్ని విధాలుగా అభివద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.మంథనిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఒక్క రోజంతా మంథనిలోనే ఉంటానని, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష చేసి మంథనిని తీర్చిదిద్దుకునేలా ప్రణాళికలు చేద్దామన్నారు. మంథని దరిద్రం పొగోట్టే బాధ్యత తనదని, పుట్ట మధును గెలిపించే బాధ్యత మంథని ప్రజలదేనని ఆయన అన్నారు. బీసీలకు రాజకీయ అవకాశాలు ఇవ్వడంలేదని ఆందోళనలు చేస్తారని, కానీ మంథనిలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఎందుకు మద్దతు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆనాటి పీవీ నర్సింగరావు హయాంలో మొదలుపెట్టిన రింగ్‌రోడ్డును ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి చేసిన ఘనత పుట్ట మధూకర్ దేనన్నారు. మంథని ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కషిచేసిన నాయకుడు పుట్ట మధూకర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉండేటోళ్లకు ఓట్లేస్తే వాళ్లను కలిసేందుకు పట్టణాలకు పరుగులు పెట్టాలని అలాంటి నాయకులు మనకు ఎందుకని ఆలోచించాలన్నారు.

ఇక్కడే పుట్టా...ఈ మట్టిలో కలిసే వరకు ఉంటా...
పుట్ట మధూకర్, ఎమ్మెల్యే అభ్యర్థి

ఈ మట్టిలో పుట్టిన తాను ఈ మట్టిలో కలిసే వరకు ఇక్కడే ఉంటానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ చీకటిలో మగ్గిపోయిన మంథని ప్రాంత ప్రజలకు వెలుగు అందించాలన్న ఆరాటంతో ముందుకు సాగుతున్నానని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచి మంథని ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, పేదవాడి ఆకలి తీర్చామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వా దంతో మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినా,కాంగ్రెస్ అబద్దాలు నమ్మి దూరం చేశారని, మళ్లీ సీఎం కేసీఆర్ ముందుచూపుతో జడ్పీ చైర్మన్‌గా ఎన్నికై ప్రజా సేవలో ఉన్నానని అన్నారు. ఆడబిడ్డలకు కాన్పు కష్టాలు ఉండవద్దని ఆలోచన చేసి మహదేవ్‌పూర్ మండలంలోని రింగ్ రోడ్‌లో ఉన్న వాగుపై బ్రిడ్జిలు నిర్మించామని చెప్పారు. తొమ్మిదేండ్ల కాలంలో తాను మంథని ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించానని, ఆకలి తీర్చేతనపై కాంగ్రెస్ నాయకులు అబద్దాలు, దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాబోయేది ముఖ్యమంత్రి కేసీఆర్ అని, వారి నాయకత్వంలో ఎమ్మెల్యేగా గెలిచి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. బీసీ బిడ్డగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పించారని, ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

అలుపెరగని బాటసారులు

(మొదటి పేజీ తరువాయి)

అదే చెన్నమనేని రమేష్‌బాబుపై బీజేపీ తరుపు పోటీ చేసి 5268 స్వల్ప ఓట్ల తేడాతోనే ఓటమిపాలయ్యారు. మళ్లీ 2018లో తిరిగి కాంగ్రెస్‌లో చేరిన ఆది శ్రీనివాస్ మళ్లీ పోటికి దిగి 28వేల ఓట్లతో రెండోస్థానంలో నిలిచారు. ఇలా నాలుగు ఎన్నికల్లో కూడా గెలుపు కోసం పోరాడుతూనే ఉన్న ఆది శ్రీనివాస్ మళ్లీ తన అదృష్టాన్ని, ప్రజల్లో ఉన్న సానుభూతిని పరీక్షించుకోబోతున్నారు. చెన్నమనేని విషయానికొస్తే ఈయనా గతంలో రెండు సార్లు కరీంనగర్ నుంచి పోటీ చేసి ఓడిన నాయకుడే కావడం గమనార్హం. 2009లో కరీంనగర్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి రెండో స్థానం దక్కించుకున్నారు. 2014లో మూడో స్థానంతో సరిపెట్టుకోగా.. 2018లో కాంగ్రెస్ టికెట్ దక్కనే లేదు. ప్రస్తుతం వేములవాడ బరిలో బీఆర్ఎస్ తరుపున రంగంలోకి దిగారు. అయితే ఈయనతోపాటు ప్రత్యర్థిగా ఉన్న ఆది శ్రీనివాస్ కూడా వరుస ఓటమిలతో పోరాడుతున్న రాజకీయ బాటసారి కావడం గమనార్హం.

సిరిసిల్లలో కేకే.. ధర్మపురిలో అడ్లూరి...

సిరిసిల్ల నియోజకవర్గంలో 2009 నుంచి కేటీఆర్‌పై కేకే మహేందర్‌రెడ్డి పోటీ చేస్తూనే ఉన్నారు. అయితే 2009 ఎన్నికల్లో చివరి నిమిషంలో అనూహ్యంగా సిరిసిల్ల తెరమీదకు కేటీఆర్ పేరు రావడం, అప్పటికే టిక్కెట్ కన్ఫార్మ్ అనుకున్న కేకే మహేందర్‌రెడ్డిని టీఆర్ఎస్ పక్కనబెట్టడం చకాచకా జరిగిపోయాయి. అయినప్పటికీ కేకే స్వతంత్రంగా పోటీకి దిగారు. అప్పుడు కేవలం 171 ఓట్ల తేడాతోనే కేటీఆర్‌పై ఓటమిపాలయ్యారు. తరువాత కాంగ్రెస్‌లో చేరగా 2014 ఆ పార్టీ టిక్కెట్ ఇవ్వలేదు. అయినా 2018లో కాంగ్రెస్ టిక్కెట్ దక్కించుకుని మళ్లీ బరిలోకి దిగితే ఏకంగా 89వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం 2023లో కూడా కేటీఆర్‌పై పోటీకి సై అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో 2009 ధర్మపురిలో టీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై కాంగ్రెస్ తరుపున అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పోటీకి దిగుతూనే ఉన్నారు. అయితే 2009లో ఈశ్వర్ చేతిలో కేవలం 1484 ఓట్ల తేడాతోనే ఓడిపోయారు. తిరిగి 2014లోనూ మళ్లీ పోటీకి దిగిన లక్ష్మణ్‌కుమార్ 18679ఓట్ల తేడాతో రెండోస్థానంలో నిలిచారు. గత 2018ఎన్నికల్లో కేవలం 441ఓట్ల తేడాతోనే 'అడ్లూరి' ఓడిపోయారు. మూడుసార్లు కొప్పుల స్వల్ప ఓట్ల తేడాతోనే ఓటమిపాలవుతూ వస్తున్న లక్ష్మణ్‌కుమార్ ఈసారి కూడా వెనుకంజ వేయకుండా మళ్లీ పోటీకి దిగి ప్రజల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌కు మానేరు విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంత రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్ : 31వ నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి ప్రదర్శన పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జి.సరిత రెడ్డి తెలిపారు. కరీంనగర్ మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన అజ్మతున్నిస్సా, హర్షిక లు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. సమాజంలో ప్లాస్టిక్ నిషేధం జరుగుతున్న నేపథ్యంలో ప్లాస్టిక్ గ్లాసులకు, పేపరు కప్పులకు బదులుగా కొబ్బరి చిప్పలతో ఉపయోగపడే విధంగా వస్తువులను తయారు చేసి అద్భుతంగా ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంత రెడ్డి అభినందించారు. విద్యార్థులను మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

నవతెలంగాణ
3
కరీంనగర్-రాజన్న సిరిసిల్ల
బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

పుస్తకాలు చదివితేనే లోకజ్ఞానం తెలుస్తుంది

- డీఈవో జనార్దన్ రావు

నవతెలంగాణ-కరీంనగర్

పుస్తకాలను చదివితేనే లోకజ్ఞానం తెలుస్తుందని జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సెంటు ఆల్ ఫోన్స్ స్కూల్లో నవ తెలంగాణ పబ్లిక్ సింగ్ హౌస్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన శాలను స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, నవతెలంగాణ కరీంనగర్ బ్యూరో బండోజు శ్రీకాంత్, డివైఎఫ్ఐ నరేష్, నవతెలంగాణ జాబ్ వర్క్ ఇన్‌చార్జి కనకం రమేష్, నవతెలంగాణ ఎడివిటీ ఇన్‌చార్జి కవ్వంపల్లి వేణు కుమార్ తో కలిసి కరీంనగర్ డీఈవో జనార్దన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదివితేనే లోకజ్ఞానం తెలుస్తుంది మంచి క్రమశిక్షణ వస్తుందని పుస్తకాలు చదవడం


పుస్తకాలను పరిశీలిస్తున్న డీఈవో జనార్దన్‌రావు

అలవాటు చేసుకోవాలని అన్నారు. నవతెలంగాణ బుక్ హౌస్ వారు శ్రమకూర్చి, పుస్తక ప్రదర్శనను పాఠశాలలో నిర్వహించడం అభినందనీయం అన్నారు. పుస్తకాలు మీకు అందుబాటులో లేనప్పుడు జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించి అందులో పుస్తకాలను చదవాలన్నారు. ప్రతి స్కూల్లో నిర్వహిస్తే బావుంటుందని నవతెలంగాణ బుక్ హౌస్ వారికి సూచించారు. అనంతరం నవతెలంగాణ బుక్ హౌస్ ఇన్‌చార్జి పురుషోత్తం సతీష్ మాట్లాడుతూ పుస్తక యజ్ఞంలో భాగంగా ప్రతి పాఠశాలకు ప్రతి విద్యార్థి దగ్గరికి పుస్తకాన్ని తీసుకెళ్లి విద్యార్థులను చదువుతోపాటు చైతన్యవంతంగా చేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ పుస్తక పరిచయంలో జాతీయ అంతర్జాతీయ రచయితల బాల సాహిత్యం మోరల్ స్టోరీస్ తో పాటు రకరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచామన్నారు. ముందు ముందు అన్ని పాఠశాలలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, విద్యార్థి చదివే పుస్తకాల మీద పోటీలు నిర్వహించి తగిన ప్రోత్సాహక బహుమతులు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. 10 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో నవ తెలంగాణ సిబ్బంది శివ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-తిమ్మాపూర్ :
మండలంలోని నేదునూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టాటా బిల్డింగ్ ఇండియా ఆధ్వర్యంలో జూనియర్, సీనియర్ కేటగిరీలలో "వ్యర్థాలను తగ్గించడానికి ప్రోత్సహించడానికి అనుసరించ గల ఐదు అలవాట్లు ఏమిటి" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు తెలిపారు. జూనియర్ కేటగిరిలో కాల్వ లావణ్య గోల్డ్ మెడల్, రామ్ చరణ్ సిల్వర్ మెడల్, చాణిక్య ఈశ్వర్ బ్రాంజ్ మెడల్, సీనియర్ కేటగిరిలో స్వర్ణదేశ్ గోల్డ్ మెడల్, భూమిక సిల్వర్ మెడల్, స్ఫూర్తి బ్రాంజ్ మెడల్ పొందినట్లు తెలిపారు. వీరిని టాటా సంస్థ రీజినల్ మేనేజర్ లీలా కష్ణ రాజ్ కిరణ్, రజినీకాంత్, మనోజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, జాకీర్ హుస్సేన్, పద్మ ఫాతిమా, అమల, శ్రీధర్ పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులు

మొగిలిపాలెంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-తిమ్మాపూర్:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో మంగళవారం కాన్సర్ డే సందర్భంగా వయోవద్ధుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 100 మంది వయోవద్ధులకు ఉచితంగా బీపీ, షుగర్ టెస్ట్ చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ చైర్మన్ పి.కేశవరెడ్డి, సెక్రెటరీ ఊట్కూరి రాధాకష్ణరెడ్డి, ట్రెజరర్ పి.శ్రీహరిరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి, మొగిలిపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుల్లారావు, సిబ్బంది, పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-జమ్మికుంట:
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న కాంగ్రెస్ నాయకులు సలీం పాష, చిన్నింటి నాగేంద్ర, అరుకాల కార్తీక్, పందిళ్ళ శంకర్ ,పైతారి శ్రీకాంత్ , దన్యాకుల మనోజ్ రెడ్డి, చిలువేరు రాజమౌళి,దొడ్డే నవీన్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-సైదాపూర్ : మండలంలోని రాయికల్ తండా గ్రామంలో బీఅర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కూమర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఇంటింటి ప్రచారం చేసినా బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొండ గణేష్ , సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి,గ్రామ సర్పంచ్ బర్మావత్ అక్షయ శ్రీనివాస్ నాయక్ సీనియర్ నాయకులు బర్మావత్ శంకర్ నాయక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

నవతెలంగాణ-తిమ్మాపూర్ :
నుస్తులపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ రావుల రమేష్ గారి అధ్యరంలో గ్రామానికి చెందిన పలువురు నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాల కిషన్ సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బేతీ శ్రీనివాసరెడ్డి, నాయకులు, దుల్గుంటి సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నూనె సురేష్, పాశం అశోక్ రెడ్డి, పెట్టం రమేష్, మహమ్మద్ అజరుద్దీన్, కొంటు రంజిత్, గంట్ల రమేష్, గాజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మండల అధ్యక్షుడు రమేష్

బెటాలియన్ విస్తృత పర్యటన

- బెటాలియన్‌ను సందర్శించిన డీఐజీ ఎంఎస్ సిద్దిఖీ

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్: బెటాలియన్ వార్షిక తనిఖీల్లో భాగంగా 17వ పోలీస్ బెటాలియన్ మంగళవారం డీఐజీ ఎంఎస్ సిద్ధిఖీ సందర్శించారు. ఈ సందర్భంగా కమాండెంట్ యస్.శ్రీనివాసరావు వారికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వచ్చిన డీఐజీ సిద్ధిఖీ బెటాలియన్‌లో విస్తృతంగా పర్యటించి పర్యవేక్షించారు. పరిపాలన ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి మినిస్టీరియల్ స్టాఫ్‌కు సంబంధించిన విభాగాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. బెటాలియన్ కు సంబంధించిన యూనిట్ హాస్పిటల్, మోటార్ ట్రాన్స్పోర్ట్, బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీస్, క్వార్టర్ మాస్టర్ ఆఫీస్ వింగ్‌ల యొక్క వివిధ రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గాడ్ రూంను ప్రారంభించి కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. నిర్మాణంలో ఉన్న పరిపాలన భవనాన్ని, బెల్ ఆఫ్ ఆర్మ్స్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లా డుతూ వార్షిక తనిఖిలో భాగంగా డీఐజీ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారని, అధికారులు మరియు సిబ్బందితో ఇంటరాక్ట్ అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు శ్రీ ఎ. జయప్రకాష్ నారాయణ గారు,యమ్.పార్థసారథి రెడ్డి గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి బి.శైలజ గారు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


బెటాలియన్‌ను సందర్శిస్తున్న డీఐజీ

గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నవతెలంగాణ-సిరిసిల్ల

గంజాయి, మత్తుపదార్థాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నీల్ కంటూ పాడల్(24) అనే వ్యక్తి ఒరిస్సా రాష్టం నుంచి అక్రమంగా గంజాయి వేములవాడ పట్టణానికి విక్రయించడానికి వస్తుండగా తగిన సమాచారం మేరకు తిప్పపూర్ బస్టాండ్ వద్ద టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నీల్‌కంటూ పాడల్‌ని అదుపులోకి తీసుకొని నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందుతునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తు ముందుకు సాగుతుందని అన్నారు. గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కి లేదా డయల్100కు సమాచారం అందించాలచాలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గడిచిన రెండు నెలల కాలంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న, సేవిస్తున్న వారిని గుర్తించి 32 కేసులలో 52 మందిని అరెస్ట్ చేసి 33 కిలోల 567 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.


మాట్లాడుతున్న ఎస్పీ

కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు

నవతెలంగాణ-వీర్నపల్లి

వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కేకే మహేందర్‌రెడ్డికి టికెట్టు ఇచ్చినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాకా యలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుగులోతు హరిలాల్, మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ, వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమౌళి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బోనాల శ్రీను, జిల్లా మహిళా కార్యదర్శి పల్లవి, మండల అధ్యక్షురాలు మంజుల, నాయకులూ కాంతయ్య, రవి,శ్రీనివాస్, మదన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.


టపాసులు కాల్చుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

వేములవాడలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బిగ్ షాక్..

నవతెలంగాణ-వేములవాడ

వేములవాడ పట్టణంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. వేములవాడ పట్టణ 26వ వార్డ్ కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సునంద-శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు పడిగేల మహేష్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు రాంపల్లి రాంబాబులు మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ డైరెక్టర్ నామాల ఉమ-లక్ష్మీ రాజాం, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాదాడి గజానంద రావు, తీగల రవీందర్ గౌడ్, నరాల దేవేందర్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, యాచమనేని శ్రీనివాసరావు, జడల లక్ష్మీ-శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్ ముప్పిడి సునంద

- ఇంటింటా ప్రచారం నిర్వహించిన చల్మెడ సతీమణి

గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేములవాడ పట్టణంలోని 23వ వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సతీమణి సునీల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవిలతో కలిసి వార్డులోని ప్రచారం చేశారు. వారి వెంట కౌన్సిలర్లు జడల లక్ష్మీ-శ్రీనివాస్, కందుల శ్రీలత-క్రాంతి, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, చందు, నాయకులు గూడూరి మధు, అక్రమ్, బాబా, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

కేకేకు టికెట్ ఇవ్వడంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవ తెలంగాణ / గంభీరావుపేట:
గంభీరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ కమిటీ ప్రకటించడంపై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరుశరాములు,జిల్లా కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్, బీసీ సెల్ మండల మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు యాదుల, అధ్యక్షులు గుర్రం రాజు గౌడ్, గంభీరావుపేట పట్టణ శాఖ అధ్యక్షుడు పాపా గారి రాజు, గౌడ్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు, కొక్కు రాజారాం, అంజా గౌడ్ ఉన్నారు.


టపాసులు కాల్చుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

c m y k

జిల్లా పోలీసులకు ఉలేన్ కోట్స్ పంపిణీ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జిల్లా పోలీసులకు నూతన ఉలేన్ కోట్స్‌ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లా పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు, అడ్మిన్ ఆర్ఐ జానిమియా, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో సీపీ తనిఖీ

నవతెలంగాణ-కరీంనగర్ క్రైం



మాట్లాడుతున్న సీపీ అభిషేక్

కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను సీపీ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ మంగళవారం చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీం నగర్‌రూరల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీణవంకలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్



ఫ్లాగ్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న అడిషనల్ డీసీపీ

నవతెలంగాణ-వీణవంక

వీణవంక మండలంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఏ.లక్ష్మీనారాయణ జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. దాదాపు 102 మంది పోలీసులతో వీణ వంక మండల కేంద్రంలో ఈ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు లక్ష్మీ నారాయణ, హుజురాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు జమ్మికుంటటౌన్ రమేష్, జమ్మికుంట కె.కిశోర్, హుజురాబాద్ రమేష్, వీణవంక ఎస్ఐ ఎండీ అసిఫ్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పాడి కౌశిక్‌రెడ్డి ప్రచారం

నవతెలంగాణ -హుజురాబాద్



మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

మండలంలోని రాంపూర్, రంగాపూర్, బోత్తలపల్లి, జూపాక గ్రామాల్లో ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ హుజూరాబాద్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ప్రచారం మంగళవారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బండి రమేష్ ,జూపాక ఎంపీటీసీ వేణు, ముఖ్యకార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరం

నవతెలంగాణ-మేడిపల్లి



పరీక్షిస్తున్న వైద్యులు

మండలంలోని పోరుమల్ల ప్రభుత్వ పాఠశాలలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్‌చంద్ర, డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 90 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మలత, పోచమ్మ ఏఎన్ఎం గణిత, సరస్వతి, లాబ్ టెక్నీషియన్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, ఫార్మసిస్ట్ ప్రియా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాయమున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ల ఓటమే లక్ష్యంగా పని చేయాలి

సీపీఐ నాయకులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్



కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ శ్రేణులు ఎన్నికల్లో పని చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యుల, ప్రజా సంఘాల సంయుక్త సమావేశం జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. చాడ వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తుల, పెట్టుబడిదారుల కనుసన్నల్లో పరిపాలన కొనసాగి స్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు దేశ సంపదను కొల్లగొట్టి దారదాత్తం చేస్తుందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల బ్రతుకులపై భారం వేస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి అబాసుపాలయిందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేసిన కేసీఆర్‌ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకట స్వామి, గుంటి వేణు, తాండ్ర సదానందం, వెన్న సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి, గోషిక మోహన్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి పాల్గొన్నారు.

డీసీసీ కార్యాలయం ఎదుట కార్యకర్తల ధర్నా

- అందరిని కలుపుకొని పని చేస్తా
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎమ్మెల్యే

అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్

నవతెలంగాణ-కరీంనగర్



కార్యకర్తలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్

పదేండ్లు కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ కష్టకాలంలో పార్టీ జెండాలు మోస్తూ ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ పార్టీని వీడకుండా ఉన్నా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి టికెట్ ఇవ్వలేదని పార్టీ నాయకులు, కార్యకర్తలు డీసీసీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ అక్కడి చేరుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలను సముదాయించారు. మీరంతా పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడుతున్నారని, మీరంటే తమకు ఎంతో గౌరవం ఉందని, మీ కష్టానికి తగ్గ ఫలితం లభించాలని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని చెప్పారు. అధిష్టానం ఆశీస్సులతో టికెట్ వచ్చిందని, అందరి సహాయ సహకారాలు కావాలని వారికి విజ్ఞప్తి చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్యాలయానికి వెళ్లి పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు అందరికి సముచిత స్థానం లభించే విధంగా కృషి చేస్తానని, కానీ అధిష్టానం మాకు ఎందుకు టికెట్ ఇవ్వలేదో చెప్పాలన్నారు. పురుమల్ల శ్రీనివాస్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడిని కార్యకర్తల సమక్షంలో ఆలింగనం చేసుకొని మీ అందరి మద్దతు కావాలని కోరారు. పురుమళ్ల శ్రీనివాస్‌కు డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి థిస్ ఇస్ కార్యాలయంలోకి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

నామినేషన్‌కు పటిష్ట బందోబస్తు

పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

నవతెలంగాణ-కరీంనగర్ క్రైం



బైనాక్యులర్ ద్వారా పర్యవేక్షిస్తున్న సిబ్బంది

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ మొదలైనందున, ప్రక్రియ ముగిసే వరకు కమిషనరేట్ వ్యాప్తంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ పరంగా భద్రతా చర్యలు చేపట్టామని కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) ఎ.లక్ష్మీనారాయణను ప్రత్యేకంగా నియమించినట్టు చెప్పారు. నగరంలోని సున్నితమైన, శాంతి భద్రతలు సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాల్లో రూఫ్ టాపుల్లో సిబ్బందిని కేటాయించి బైనాక్యులర్ ద్వారా పర్యవేక్షించేలా, వీడియో కెమెరాల ద్వారా ర్యాలీని చిత్రకరించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

పేదల కోసం ఆలోచించేది కాంగ్రెస్సే

కాంగ్రెస్ హుజూరాబాద్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్

నవతెలంగాణ- హుజూరాబాద్‌రూరల్



మాట్లాడుతున్న ప్రవీణ్‌బాబు

పేదల కోసం ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. మంగ శవారం హుజూరాబాద్ మండలంలోని శాలపల్లి, ఇందిరా నగర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, నోటిఫి.కేషన్లు రద్దు చేస్తూ వారి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ- మల్యాల

మండల కేంద్రంతో పాటు కొత్తపేటలో చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, వార్డు సభ్యులు సంకర్తి నరేష్, నల్లపు మల్లేశం, డైరెక్టర్ కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-హుజురాబాద్

ఈనెల 6,7 తేదీలలో హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాలల అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ముగిశాయి. సోమవారం 14, 17 ఏండ్లలోపు బాలబాలికలకు పోటీలు నిర్వహించినట్టు ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగా ఎస్. దేవేందర్, ఏ. వివేక్, కె .ఆశిష్ కుమార్ ,గౌరీ ప్రసాద్ ,కె .ఆకాష్ జై శృతి, టి మేఘన నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వేముల రవికుమార్, టి భాగ్యలక్ష్మి. సిహెచ్ శ్రీనివాసరావు ప్రవీణ, ఎస్.అనిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -మెట్ పల్లి

మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన రాయల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, మైనారిటీ యువకులు, ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన 30 మంది మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొప్పుల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు మధు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలంలోని అనంతారం, గుట్రాజ్‌పెల్లి గ్రామాల్లోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్ చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఉపసర్పంచ్ మహేష్, శ్రిపాల్, సురేందర్, నాగరాజు, గంగన్న, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

చొప్పదండిలో ఒక నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గంలోని మంగళవారం ఒక నామినేషన్ దాఖలు అయింది. మండలంలోని చాకుంట గ్రామానికి చెందిన ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి జంగం సాధన నియోజకవర్గ ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయికు నామినేషన్ పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎడపెల్లిబాబు, కొమ్ము విక్రం, కురుమ సురేష్, కుడుకుల మధు, ఎడపెల్లి అభిలాష్, గుడ్ల అజయ్, గసిగంటి ఉపేంద్ర, కల్లేపల్లి బాబు, పల్లెపెల్లి వనజ, కన్నం సునీత పాల్గొన్నారు.

రాజలింగంపేటలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం



కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్‌నాయకులు

నవతెలంగాణ- మేడిపల్లి

భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఈదుల లింగంపేట గ్రామ సర్పంచ్ వంగ వెంకటేశం ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, రాజలింగంపేట గ్రామ సర్పంచ్ గాజోజి చారి, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, కమలాకర్‌రావు, పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ 5
రాజన్న సిరిసిల్ల
బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

వేములవాడలో బీసీ ఓటర్లు ఎటువైపు..!

- పోరాడి ఓడిన వికాస్
- తుల ఉమ టికెట్ ఇవ్వడంతో బీసీ ఓట్లు చీలే అవకాశం
- అది శ్రీనివాస్, చల్మెడ మధ్య పోటీ
- ఇద్దరికి చివరి ఎన్నిక

నవతెలంగాణ-చందుర్తి: అన్ని పార్టీల అభ్యర్థులను ఆయా పార్టీలు ముందుగానే ప్రకటించినప్పటికీ భాజపా మాత్రం అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంలో జాప్యం చేసింది. దీంతో వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని గత రెండు సంవత్సరాలుగా వికాసరావు సేవ కార్యక్ర మాలు చేపట్టాడు. అదేవిధంగా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ కూడా భాజపా టికెట్ ఆశించి ప్రజల్లో ముందుగానే తనకే టికెట్ అని ప్రచారం చేసుకుంది. దీంతో ఇద్దరి మధ్య పోటీ తీవ్రం కావడంతో టికెట్ నాన్చుడు జరిగిందని తెలుస్తుంది. సిరిసిల్ల టికెట్ రాణి రుద్రమకు ఇవ్వడంతో వేములవాడ కూడా తుల ఉమకు ఇస్తారని ప్రచారం జరిగింది. దీంతో తుల ఉమ ముందుగానే ప్రచార రథాలు సిద్ధం చేసుకుంది. జిల్లాలో రెండు మహిళ భాజపా టికెట్ కెటాయించింది.

- **ముగ్గురు బీసీ సామాజిక వర్గం, ఒకరు వెలమ సామాజిక వర్గం**

వేములవాడలో ముగ్గురు బీసీ సామాజిక వర్గం, ఒకరు వెలమ సామాజిక వర్గం నుంచి పోటీకి సిద్ధమయ్యారు. బీసీ వర్గం నుంచి అది శ్రీనివాస్, తుల ఉమ, గోలి మోహన్, వెలమ సామాజిక వర్గం నుంచి లక్ష్మి నర్సింహారావు పోటీలో ఉన్నారు.


తుల ఉమ


గోలి మోహన్


అది శ్రీనివాస్


లక్ష్మీనర్సింహా రావు

- **అది శ్రీనివాస్, లక్ష్మీనర్సింహారావు మధ్య పోటీ**

2007లో కరీంనగర్ ఎమ్మెల్సీగా చల్మెడ లక్ష్మీనర్సింహారావు పోటీ చేసి ఓడిపోయాడు. 2009, 2014 సంవత్సరంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి చెందాడు. 2009 సంవత్సరంలో అది శ్రీనివాస్ వేములవాడ శాసన సభఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమి చెందాడు. 2014, 2018లో జరిగిన వరుస ఎన్నికల్లో రమేష్‌బాబుపై కొద్దీ పాటి మెజార్టీతో ఓటమి చెందాడు. 2023 నాల్గో ఎన్నిక కావడంతో అటు చల్మెడ ఇటు లక్ష్మీనర్సింహారావుకు ఇది చివరి ఎన్నిక అని ప్రజలు వాపోతున్నారు. దీంతో ఎవరి సింపతి ఎంతవరకు పని చేస్తాది అని ఎన్నికల తర్వాత తెలుస్తోంది. బీఆర్ఎస్ తరుపున లక్ష్మీనర్సింహారావు, ప్రభుత్వ పథకాల పేరుతో ముందుకు వెళ్తున్నాడు. ఓడి న ప్రజల మధ్యనే ఉంటూ అందుబాటులో ఉంటు న్నాను అని ప్రజల్లో మమేకం ఐతున్నారు. మరో వైపు గా తుల ఉమ కూడా బీసీల ఓట్లకు గాలం వేస్తుంది. గోలి మోహన్ కూడ కొంత మేర సింపతితో తన బంధువుల ఓట్ల ను చీల్చే అవకాశం ఉండగా బీఆర్ ఎస్ అభ్యర్థి గెలిచే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

- **వికాస్ రావు సేవలు బూడిదలో పన్నీర్!**

వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని వికాసరావు రెండేళ్లుగా సామాజిక సేవ కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించారు. కానీ చివరికి తుల ఉమకు టికెట్ ఇవ్వడంతో వికాసరావు పోరాడి ఓడినాడు.

వన నైపుణ్యాలు పెంపుదల..
- డీఈవో రమేష్

నవతెలంగాణ-తంగళ్ళపల్లి


మాట్లాడుతున్న డీఈవో

గ్రామీణ ప్రాంత కిశోర బాలికల కోసం జీవన నైపుణ్యాలు పెంపొందిం చడానికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ఎంతగానో దోహదప డతాయని డీఈవో రమేష్ అన్నారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రమేష్ హాజరై మాట్లాడారు. జిల్లాలోని కేజీబీవీ విద్యా సంస్థలలో 6-12 తరగ తులు చదువుతున్న విద్యార్థులకు సోషల్ సైన్స్ ఒప్పందం దోహదం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా ఉండాలి, నిర్ణయం తీసుకోవడం లాంటి నైపుణ్యాలు ఎలా ఉండాలి.. పారిశ్రామికవేత్తలుగా కావాలంటే ఎలాంటి నైపుణ్యాలు ఉండాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, పి. లక్ష్మీరాజం, ఫ్యాకల్టీ ఆఫ్ టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ప్రాజెక్టు డైరెక్టర్, డాక్టర్ జోసఫీ అంతోని, లలితా రాజ్, పద్మజ, సీడీపీవో ఆనందిని, స్వర్ణలత, వర్షిత పాల్గొన్నారు.

సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట


హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయ మని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మంగళవారం పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో నర్సయ్య మాట్లాడుతూ కేకే మహేందర్‌రెడ్డి చేసిన సేవలను టీపీసీసీ గుర్తించి సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల కృష్ణ, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, సూడిద రాజేందర్, కొత్తపల్లి దేవయ్య, ఎండీ ఇమా మ్, అనవేని రవి, గంట బుచ్చగౌడ్, మల్లారెడ్డి, గంగయ్యలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయుత

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట


ఆర్థిక సహాయం చేస్తున్న హెల్పింగ్ సొసైటీ సభ్యులు

మండలంలోని నారాయణపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం శివరాత్రి మల్లేష్ (36) అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 8వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు శివరాత్రి లక్ష్మణ్, సీనియర్ నాయకులు గోగుల రమేష్, యాపకాయల సంతోష్, కార్యదర్శి శివరాత్రి శ్రీను, మండల ఉపాధ్యక్షుడు ఓర్సు రాజేందర్, గండికోట రవి, శివరాత్రి సుధాకర్, వల్లెపు కృష్ణ, కోడదల కొమురయ్యను పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విశ్వ రూప సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వీర్నపల్లి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వీర్నపల్లి మండలం కేంద్రంతోపాటు వన్‌పల్లి, గర్జనపల్లి గ్రామాల్లో మంగళవారం చలో హైదరాబాద్ విశ్వ రూప మహ సభను కర పత్రాలను మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ కాన పురం లక్ష్మణ్ మాదిగ ఆవిష్కరించారు. నవంబర్ 11 న తల పెట్టిన మాదిగ మాదిగ ఉపకులాల విశ్వ రూప మహ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..
- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్..

నవతెలంగాణ-వేములవాడ


మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీతో స్వచ్ఛందంగా అభిమానులు, కార్యకర్తలు వేలాదిమంది తరలి రావడంతో జన సముద్రంగా మారింది.. ఎమ్మార్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల కాలంలో వేములవాడ ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని అన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీకి రెండు రోజులుగా షాక్ ఇస్తూ ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు మొదలయ్యాయి. మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే రమేష్ బాబుకు సన్నిహితుడు, నమ్మిన బంటుగా ఉన్న వ్యక్తి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పీర్ మహమ్మద్, బీజేపీ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ కూరగాయల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ కోయినేని శ్రీనివాస్, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త తాటికొండ వాణి- పవన్, ఆర్యవైశ్య నాయకులు హస్తం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సహకారం వెంకటస్వామి పులి రాంబాబు కనికరపు రాకేష్, వస్తాది కృష్ణప్రసాద్, తంగెళ్ల గణేష్, చిలక రమేష్, తోట లహరి, పాత సత్యలక్ష్మి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వడ్డెర కులస్తులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట


మాట్లాడుతున్న వడ్డెర కులస్తులు

వడ్డెర కులస్తులకు న్యాయం జరగాలని, న్యాయం చేస్తామని హామీ ఇస్తేనే మా మద్దతు ఇస్తామని వడ్డెర సామాజికవర్గ మండల అధ్యక్షుడు శివరాత్రి లక్ష్మణ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం వడ్డెర సామాజిక వర్గ మండల అధ్యక్షుడు శివరాత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికీ వడ్డెర కులస్తుల బతుకులు ఏ ప్రభుత్వం ద్వారా కూడా మారలేదన్నారు. ఎల్లారెడ్డిపేట మండల వ్యవధిగా 2138 ఓటు బ్యాంకు ఉన్న వడ్డెరలను ఇంతవరకు ఏ ప్రభుత్వం పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ఉపాధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి శివరాత్రి, శ్రీనివాస్, సభ్యులు అరవింద్, కృష్ణ, శేఖర్, అనిల్, సుధాకర్ పాల్గొన్నారు.

దళిత పోడు రైతులపై కేసులు ఎత్తివేసి హక్కు పత్రాలు ఇవ్వాలి

నవతెలంగాణ-వీర్నపల్లి: వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా తొమ్మిది మంది పోడు రైతులపై గతేడాది కేసులు నమోదు కాగా మంగళవారం సిరిసిల్ల కోర్టులో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ అడవి పదిర గ్రామంలో తొమ్మిది మంది పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు.

సీవీ రామన్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట


సీవీ రామన్‌కు నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

సీవీ రామన్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్య నారాయణ అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రముఖ భారత శాస్త్రవేత్త సివి రామన్ 135వ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి నివాళులర్పించారు. నిరంతరం పరిశీలన, పరిశోధన దృష్టి కలిగి ఉండి కష్టపడి చదివి భౌతికశాస్త్రం లో పరిశోధనలు చేసి రామన్ ఎఫెక్టు కనుగొని శాస్త్రీయరంగంలో అపారమైన ప్రతిభను చూపి 1930లో నోబెల్ బహుమతి పొందిన చంద్రశేఖర్ వెంకటరామణ్‌ను విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సత్యనారాయణ అన్నారు. అనంతరం క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందేశారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ అధ్యాపకులు చిలుక ప్రవళిక, మదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, ఆర్ గీత, అగోలమ్ గౌతమి, కొడిముంజ సాగర్, భోధనేతర సిబ్బంది విమల్ కుమార్, కె. దేవేందర్, ఎండి తాజోద్దిన్, లక్ష్మి, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే
- కాంగ్రెస్ నేత చక్రధర్ రెడ్డి

నవతెలంగాణ-సిరిసిల్ల


మాట్లాడుతున్న చక్రధర్ రెడ్డి

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని ఆరు నెలల వ్యవధిలోనే తెలిసిందని కాంగ్రెస్ నేత చక్రధర్ రెడ్డి అన్నారు. సోమవారం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి, మంగళవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో పట్టణ అధ్యక్షుడు చొప్ప దండి ప్రకాష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంత ప్రజలకు తాను సుపరిచితున్ని అని, బీఆర్ఎస్ అరాచక పాలనను అంతం చేయాలని బీజేపీలో చేరినట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్ గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ పరిశీలించారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు, పుస్తక నిర్వహణ, కొనుగోలు వివరాలు, ట్యాబ్ డేటా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సెంటర్ ఇన్‌చార్జి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అడిషనల్ కలెక్టర్ వెంట డీఆర్డీవో శ్రీనివాస్, డీఎస్ఓ జితేందర్, డీపీఎం పాపారావు, డిప్యూటీ తహసీల్దార్ జయంత్‌కుమార్, ఏపీఎం మార్కెటింగ్ శ్రీనివాస్, ఆర్ఐ సంతోష్, సీసీ సెంటర్ ఇన్‌చార్జిలు నాగరాజు, మంగ్య నాయక్, బుక్ కీపర్లు, కమిటి సభ్యులు, రైతులు ఉన్నారు.

నవతెలంగాణ 6

పెద్దపల్లి

బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

దోపిడీ రహిత సమాజం కమ్యూనిస్టులతోనే సాధ్యం

సీపీఎం సీనియర్ నాయకుడు ఎన్.బిక్షపతి

నవతెలంగాణ-గోదావరిఖని:
దోపిడీ రహిత సమాజం కమ్యూనిస్ట్లతోనే సాధ్యం అని సీపీఎం సీనియర్ నాయకుడు ఎన్.బిక్షపతి అన్నారు. అక్టోబర్ విప్లవ దినోత్సవ సదస్సులో భాగంగా ఎన్టీపీసీ భగత్ సింగ్ జరిగిన సదస్సులో బిక్షపతి మాట్లాడారు. ప్రపంచంలో పెట్టుబడి దారీ వ్యవస్థలో అసమానతలు పెరిగిపోయి, దోపిడీ లేని అసమానతలు, నిరుద్యోగం, ఆకలి కేకలు లేని సమాజం కమ్యూనిస్ట్ రాజ్యంలోనే సోషలిస్ట్ వ్యవస్థలోనే సాధ్యమవుతుందని అన్నారు. రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవం, కార్మిక రాజ్య స్థాపన ప్రపంచాన్నే కుదిపేసిందని అన్నారు. పెత్తందారి సమాజాన్ని కూల్చి సోషలిస్ట్ రాజ్య స్థాపన ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం. రామాచారి, నాయకులు రమణ, భాగ్య, సాయి మాధవి, గీతాంజలి, స్వప్న, సతీష్, పుష్ప, సరిత, నర్మద, ఎం.సరి త, వినయ్, సంధ్య, లావణ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం సీనియర్ నేత బిక్షపతి

వివేక్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్



ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వివేక్ వెంకటస్వామిని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింత కుంట విజయరమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వివేక్ వెంకటస్వామిని విజయ రమణారావు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఓసీపీ-3 క్యాంటీన్‌లో కార్మికుల కొరతను తీర్చాలి

టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:
ఓసీపీ-3 క్యాంటీన్‌లో కార్మికుల కొరతను తీర్చాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఓసీపి-3 బేస్ వర్క్ షాప్‌ను మంగళవారం సందర్శించిన ఆయన కార్మికులను సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కొరతతో నాణ్యమైన తినుబండారాలు చేయలేని పరిస్థితిలో ఉన్నారని కార్మికులకు సరిపడా టిఫిన్స్ సరాఫరా చేయట్లేదని గత నెల రోజులుగా 8 మంది లోటు సిబ్బందిని నియమించాలని మేనేజ్ మెంట్‌కు విన్నవించినా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి కొంగర రవీందర్, బేస్‌వర్క్ షాప్ కార్యదర్శి ఆవునూరి రాజేశం, ఏరియా కార్యదర్శి కర్క శ్రీనివాస్, నాయకులు మామిడి తిరుపతి, రమేష్, అంజయ్య, శ్రీనివాస్, మధు, అనంతరాములు కార్మికులు పాల్గొన్నారు.


కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న ఐలి శ్రీనివాస్

విజయరమణారావు ఘన విజయం సాధించాలి

- 10 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న దావత్ రెస్టారెంట్
- విజ్జన్న బిర్యాణి పేరుతో నాణ్యమైన సేవలు
- దావత్ రెస్టారెంట్ అధ్వర్యంలో ఘనంగా విజయరమణారావు జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
సబ్బండ వర్గాల ప్రజల మద్దతుతో పెద్దపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణారావు ఘన విజయం సాధించాలని దావత్ రెస్టారెంట్ నిర్వాహకులు అన్నారు.దావత్ రెస్టారెంట్ గత పది సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే విజయరామారావుచే ప్రారంభోత్సవం చేయబడిన దావత్ రెస్టారెంట్ నాణ్యమైన బిర్యాణి అందజేయడం జరుగు తుందన్నారు అతి తక్కువ ధరలకు విజ్జన్న బిర్యాణితో పాటు కూల్ డ్రింక్స్ అందజేసి వినియోగదారుల మన్ననలను పొందుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అదే స్ఫూర్తితో విజయరమణారావు జన్మదినో త్సవాన్ని దావత్ రెస్టారెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చింతకుంట విజయరమణారావు అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని రెస్టారెంట్ నిర్వాహకులు సుల్తానాబాద్ జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాశరావు, కుటుంబ సభ్యులు మినుపాల విట్టల్ రావు, మినుపాల విజయేందర్ రావు, గుజ్జ కృష్ణం రాజులు కోరారు.


విజయరమణరావు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దావత్ రెస్టారెంట్ నిర్వాహకులు

మంగళవారం మూడు నామినేషన్లు

రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో మంగళవారం 3 నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధి కారి జె.అరుణశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో స్వతంత్ర అభ్యర్థి పరువెల్లి జీవన్‌రావు, న్యూ ఇండియా పార్టీ తరుపున వేముల అశోక్, బహుజన్ సమాజ్ పార్టీ తరపున అంబటి నరేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.


నామినేషన్లు స్వీకరిస్తున్న రిటర్నింగ్ అధికారి

8వ కాలనీలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:
దేశంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.8వ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.15వ డివిజన్ అధ్యక్షుడు కుమార్ నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ నుంచి దాదాపు 300 పైచిలుకు మందితో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు మద్దతుగా ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రామగుండంలో కోరుకంటి చందర్‌ను ఓడించేందుకు ఎన్నో శక్తులు కుట్ర పన్నుతున్నాయని కానీ రామగుండం ప్రజలు చాలా తెలివిమంతులని చందర్‌కే మళ్ళీ పట్టం కడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాదే అంజలీదేవి, మండల కిషన్ రెడ్డి,నాయకులు మేడి సదయ్య, విజయా చంద్ర శేఖర్‌లు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

స్థానిక ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పండి

రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్


కండువా కప్పి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:
స్థానిక ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 6వ డివిజన్ సప్తగిరి కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గడ్డం శ్రీనివాస్ రమాదేవి తమ అనుచరులు 1000 మందితో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన శాసన సభ్యుడు ఇసుక దోపిడి, బూడిద దోపిడి చేస్తూ, ఉద్యోగాలు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యేకు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పే సమయం వచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దాని తెలిపారు. 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న నాకు చేతి గుర్తుకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

పురం రమణ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభకు తరలిన జనం

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
పెద్దపల్లిలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ భారీ బహిరంగ సభకు మున్సిపల్ పరిధిలోని పూసాల, ఆరపల్లి గ్రామాల నుంచి బీఆర్ఎస్ యువ నేత పురం రమణ సీనియర్ నాయకులు కోట రంగా రెడ్డి, ఉస్తేం రవి ఆధ్వర్యంలో మహిళలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు యువకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పురం రమణ,కోట రంగారెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనో హర్ రెడ్డి ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఆదేశాల మేరకు సీఎం ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలను భారీగా తరలించినట్లు వారు పేర్కొ న్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్తేం రవి, తిరుపతి రెడ్డి, పిట్టల సుధాకర్, సంపత్, వైద్య శివతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


జెండా ఊపి వాహనాలను సభకు తరలిస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లర్లకు పంపాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మండలంలో చిన్నకల్వల, కొదురుపాక గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి ట్రక్‌షీట్ జనరేట్ చేయాలన్నారు. రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్

రామగుండం ఆడబిడ్డగా అవకాశం ఇవ్వండి

రామగుండం బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ఆడబిడ్డగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని రామగుండం బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ రామగుండం రైల్వే స్టేషన్, శివాజీ నగర్, అయోధ్యనగర్‌లలో బీజేపీ అభ్యర్థి సంధ్యారాణి ప్రచారం నిర్వహించారు. కేంద్రం నిధులతోనే రామగుండం రైల్వే స్టేషన్ ఆధునీకరణ జరిగిందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించారని అన్నారు. దీని ద్వారా సుమారుగా 80 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. రామగుండంలో బీజేపీని గెలిపిస్తే రైల్వే స్టేషన్ సమీపంలో వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేస్తానని ప్రజలకు తెలిపారు. బీజేపీకి ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గంను అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఘనంగా ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గోదావరిఖని:
విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మం గళవారం ఘనంగా జరిగాయి. ఎన్టీపీసీ పీటీఎస్‌లోని మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీజీఎం కేదారి రంజన్ పాండు హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అడ్మినిస్ట్రేటీవ్ బిల్డింగ్ ఆడిటోరియంలో ఎన్టీపీసీ 49వ ఆవిర్భావ సందర్భంగా కేకట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ కార్పొరేట్ సెంటర్ కార్యాలయం నుంచి వర్చువల్ ద్వారా సీఅండ్ఎండీ గురుదీప్‌సింగ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీఎంలు ఎకే దేశాయ్, అనిల్ కుమార్, హెచ్‌ఆర్ ఏజీఎం బిజయ్‌కుమార్ సిక్దర్, ఎన్‌బీసీ సభ్యుడు బాబర్ సలీం పాషా, యూనియన్ నాయకులు, ఎగ్జిక్యూటీవ్ అసోసియేషన్ నాయకులున్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎన్టీపీసీ సీజీఎం

ఓటు హక్కు అవగాహన సదస్సు

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్‌వో) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్, రామగుండం స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూప రాణి పాల్గొన్నారు. చైతన్య రథంతో కళాజాతర బందం కళాకారులు రామగుండం నియోజకవర్గ పరిధిలోని గోదావరిఖనిలోని న్యూ పోరెట్ పల్లీ, పికె.రామయ్యా కాలనీ, కేసీఆర్ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, అదేవిధంగా గోలివాడ, అంతర్గాం, టీటీఎస్ అంతర్గాం, గ్రామాల్లో ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు తమ గేయ రచన, ఆట, పాటలతో ప్రజలను చైతన్య పరిచారు.


ఓటుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చెక్ పోస్ట్‌ల వద్ద వాహనాలు తనిఖీ

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియోజకవర్గ పరిధిలోని టోల్‌ప్లాజా బసంత్ నగర్ చెక్ పోస్టు, రామగుండం మసీద్ చౌరస్తా వద్ద అసిస్టెంట్ వ్యయ పరిశీలన అధికారి అశోక్ కుమార్, గంగానగర్ చెక్ పోస్ట్, ప్రాంతాల్లో ఎఫ్ఎస్‌టీ టీమ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా అభ్యర్థుల ప్రచార వాహనాలకు సంబంధించి వాహన అనుమతులు, సౌండ్‌మైక్ సెట్ అనుమతులు పరిశీలించి తగిన సూచనలు చేయడం జరిగింది.

అభ్యర్థి సామర్థ్యాన్ని చూసి ఓటు వేయండి

- నియోజకవర్గ అభివృద్ధి తనతోనే సాధ్యం
- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్నికలు వస్తే అందరూ మీ వద్దకు వచ్చి ఓట్లు అడగటానికి వస్తారని, కానీ ఓటు వేసే ముందు అభ్యర్థుల యొక్క సామర్థ్యాన్ని చూసి ఓటు వేయాలని, అన్ని రకాల అర్హుడునైన తనతో రామగుండం అభివృద్ధి సాధ్యమని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 35, 36వ డివిజన్ విఠల్ నగర్, సిక్ ఆసుపత్రి, తిలక్ నగర్ ఏరియాలలో ఆయన మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు. తాను అధికారంలో ఉన్నపుడు ఎక్కడ అవినీతి లేకుండా పాలన కొనసాగించానని, ఎక్కడ లేని విధంగా సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, 24 గంటలు మంచి నీటి సౌకర్యం కల్పించానని, మహిళల ఉపాధి కోసం ఏడు కోట్లు నిధులు సమకూర్చానని, తాను 450 కోట్ల నిధులు తీసుకువచ్చానని, ఇప్పటివరకు ఆ నిధులు కూడా ఖర్చు చేయలేక పోయారన్నారు. తనను గెలిపిస్తే రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ పంచశీలా, రజనీ, ఖాన్, మరిశెట్టి, సాగర్, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, కోడాటి ప్రవీణ్, వడ్లూరి రవి, వీరన్న, బిక్షపతి,చంద్రశేఖర్ గౌడ్, సురేష్ తదితరులున్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న సోమారపు సత్యనారాయణ

పద్మశాలీయులు ఐక్యతతో ఉండాలి

యువజన సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
పద్మశాలీయులు ఐక్యతతో ఉండాలని ఆ సంఘం నాయకులు అన్నారు. పద్మశాలీ సేవాసంఘం రామగుండం నియోజకవర్గ సమావేశం కళ్యాణ్ నగర్‌లోని సుమంగళి ఫంక్షన్ హాల్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలీ సేవాసంఘం, మహిళా సంఘం, పద్మశాలీ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా), యువజన సంఘం, ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. కన్వీనర్ సిరిమల్ల జయరాములు నేతృత్వంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. పద్మశాలీ సేవాసంఘం అధ్యక్షుడిగా బండారి రాజమల్లు, ప్రధాన కార్యదర్శిగా బూర్ల దామోదర్, పోపా అధ్యక్షుడిగా వడ్డేపల్లి దినేష్, ప్రధాన కార్యదర్శిగా మూర్తి, మహిళా సంఘం గౌరవాధ్యక్షురాలిగా చిప్ప లలితా శ్రీ, అధ్యక్షురాలిగా మాటేటి మౌనిక, ప్రధాన కార్యదర్శిగా మునుకుంట్ల రజిత, యువజన సంఘం అధ్యక్షుడిగా మాటేటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా బొద్దుల వేణులను నియమించారు.ఈ కార్యక్రమంలో సిరిపురం మాణిక్యం, సుంకే లింగమూర్తి, అనుమ రాజమల్లు, సిరిపురం నర్సయ్య, బొద్దుల శ్రీనివాస్, పద్మశాలీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, పద్మశాలీ కులబాంధవులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

టీఎల్పీ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రామగుండం కార్పొరేషన్ 42,42,47 డివిజన్లలో తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా డివిజన్లలోని ఇంటింటా తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగించారు. రామగుండం నియోజకవర్గంలో ఐదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన కోరుకంటి చందర్ గానీ, 66 సంవత్సరాల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గానీ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని అన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పించి గెలిపిస్తే, రామగుండంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ప్రచారంలో నాయకులు ఎ.కనకయ్య, సర్వర్, విజయ్, కుమార్, గౌరమ్మ, రాజేశ్వరీ, సలిగంటి ఓదెలు, పొన్నం రహిత, జక్కం కవిత, పెండ్లి కుమారి, అరకోటి శారద, నూనె కనకలక్ష్మి, రాజకుమారి, రజిత తదితరులున్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టీఎల్పీ అభ్యర్థి

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం


సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న భోజనపల్లి లక్ష్మణ్ కుమార్ ఉస్మానియా విశ్వ విద్యాలయం 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. వరంగల్ జిల్లా వచన కవితా పరిణామం ఒక పరిశీలన అనే అంశంపై ప్రముఖ సాహితీవేత, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి తన సిద్ధాంత గ్రంథాన్ని ఉస్మానియా విశ్వ విద్యాలయానికి సమర్పించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ఆచార్య రవీందర్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముద్దసాని పద్మాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు పాటిస్తూ విధులను నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ -పెద్దపల్లి
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్.బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ వికాస్ రాజ్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవీఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పూజలు


పూజలు నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ముత్తారం మండలం పోతారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెల్కల జితేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాక్షస పాలన అంతమై, రామ రాజ్యం లాంటి ఇందిరమ్మ రాజ్యం రావాలని, మంథని నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధిక మెజార్టీతో గెలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నెత్తెట్ల భారత లక్ష్మీ కొమురయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్ర మల్లయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నెత్తెట్ల కిరణ్, బూర్ల మల్లయ్య, బండ కుమార్ తదితరులున్నారు.

రామగుండం ప్రాంతాన్ని చీకటి కానివ్వం

- బీ పవర్ ప్లాంట్‌ను కాపాడుకుంటాం
- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ప్రాంతాన్ని చీకటి కానివ్వబోమనిని, బీపవర్ ప్లాంట్‌ను కాపాడుకుంటామని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఒకప్పుడు ఉద్యోగాలు చేసుకునేందుకు రామగుండంకు వచ్చే వారు కానీ, ఇప్పుడు వలస పోయే దుస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ శారద నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున సాగి సంతోష్‌రావు, తన అనుచరులతో కలిసి రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... స్థానిక శాసన సభ్యుడు ఇసుక దోపిడి, బూడిద దోపిడి చేస్తున్నారని అన్నారు. గోదావరికి కరకట్ట నిర్మించలేదని, భారీ వర్షాలు కురుస్తే గోదావరి పరిసర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే చాతకానితనంతో ఈ ప్రాంతం అభివృద్ధి కాలేదని అన్నారు. ఈ సారి తనను ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

మృతుని కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం పారుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని శాలగుండ్లపల్లె గ్రామానికి చెందిన సంకుర్తుల విష్ణు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం కుటుంబ సభ్యులను మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చురావు, ఏడవేన సంపత్, చొప్పరి సంపత్, ఏడవేన కమలాకర్, ఇనుముల సురేష్, సోతుకు రాజేందర్, ఇనుముల ప్రదీప్, బోడ శ్రీను, దేవేందర్‌లు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

కండువా కప్పి ఆహ్వానించిన మంథని ఎమ్మెల్యే

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్తారం మండలం పూసాల సంఘం అధ్యక్షుడు ముదురుకోళ్ల నగేష్, మధురకవి శ్రీనివాస్, తాడూరి శ్రీధర్, మధుర కవి విష్ణు, కొండ రాకేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు అనుమ సమ్మయ్యలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

మానకొండూరు బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్

నవతెలంగాణ -తిమ్మాపూర్ : బీఆర్ఎస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మానకొండూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయలేదని, ఇచ్చే హామీలను ఎలా అమలు చేస్తారన్నారు. ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో గంగుల కమలాకర్ ప్రచారం



నవతెలంగాణ-కరీంనగర్ రూరల్: కరీంనగర్ రూరల్ గ్రామాల్లో మంత్రి గంగుల కమలాకర్ ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు విలువైన ఓటు వేసి వధా చేయొద్దని, ఆ రెండు పార్టీలు ఒకటేనని... వారికి అధికారం కట్టబెడితే... మరోసారి తెలంగాణను ఆంధ్రలో విలీనం చేసి... ఇక్కడి సంపదను కొల్లగొడుతారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్దుంపుర్, మందులపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంగళ హారతులు, గజమలతో స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళ మధ్య పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ ప్రాంత ఎంపీగా గెలిచిన తర్వాత బండి సంజయ్ ఎప్పుడైనా మీకు కనిపించాడా అంటూ అడిగి తెలుసుకున్న గంగుల... భూ కబ్జాదారుడు... 30 కిపైగా కేసులతో... బైండోవర్ చేసిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని దుయ్యబట్టారు. ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తాడా... లేక కోర్టుల చుట్టూ తిరుగుతాడా ఆయనకే తెలియాలని... పచ్చని తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పని చేస్తాం..

చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్‌వై ఇన్‌చార్జి అజయ్ కుమార్



నవతెలంగాణ-చొప్పదండి : బీఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకే రవిశంకర్ బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా యువజన విద్యార్థి విభాగం పక్షాన క్షేత్రస్థాయిలో కృషి చేస్తామని చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్‌వై ఇన్‌చార్జి బంధారపు అజయ్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గాన్ని రవిశంకర్ పాలనలో కేసీఆర్, కేటీఆర్, సంతోష్ కుమార్, వినోద్ కుమార్ ల సహకారంతో నిధులు మంజూరు చేయించి ఎంతగానో అభివద్ధి చేశారని గుర్తు చేశారు. రెండోసారి చొప్పదండి ఎమ్మెల్యేగా సుంకే రవిశంకర్ ప్రజల ఆశీర్వాదం తో అత్యధిక మెజార్టీతో గెలుపు తథ్యం అన్నారు. కార్యక్రమంలో యూత్ మండల, పట్టణ అధ్యక్షు లు రాజు, శ్రీరామ్, విద్యార్థి శ్రీకాంత్, రావణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షు లు భక్తు విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కడారి వెంకటేష్, పెద్దెల్లి అనిల్, జహీర్, ప్రశాంత్, నితీష్, శివ, సందీప్, రవి, శేఖర్, మనోజ్, సంపత్, సాయి, చందు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని రామకష్ణ కాలనీకి చెందిన ఎర్రల అనిల్ కుమార్ క్యాన్సర్‌తో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం మాజీ సర్పంచ్ కిన్నెరసారయ్య, మిత్ర రియల్ ఎస్టేట్ అధినేత పోలం మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సంగుపట్ల మల్లేశం రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఊబిది కను కమ్మ ఇటీవల మతి చెందగా వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు కతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-శంకరపట్నం : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన వాంకిడి బాబు(31) పర్లపల్లి నుంచి కొత్తగట్టుకు వెళ్తుండగా శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్ దగ్గర ద్విచక్రవాహనం అదుపు తప్పి వాంకిడి బాబు, తాటిపల్లి పవన్‌లు కింద పడడంతో గాయాలయ్యాయి. స్థానికులు 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు డిసెంబర్ 1న సెలవు ప్రకటించాలి

జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ

నవతెలంగాణ-శంకరపట్నం : ఈనెల 30న తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల విధులు నిర్వహించనున్న సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు మరుసటి రోజు డిసెంబర్ 1వ తేదీన సెలవు ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఎన్నికల విధులు ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

కరీంనగర్ కాపుల మధ్యే త్రిముఖ పోరు..!



- బీఆర్ఎస్ నుంచి గంగుల కమలాకర్
- బీజేపీ నుంచి బండి సంజయ్
- కాంగ్రెస్ నుంచి పురుమళ్ల శ్రీనివాస్
- రసవత్తరంగా మారిన రాజకీయం

నవతెలంగాణ-కరీంనగర్ :

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కరీంనగర్ రాజకీయాలన్ని కాపుల చుట్టే తిరుగుతున్నాయి. 15 ఏండ్ల క్రితం వరకు కూడా అగ్రవర్ణాలు పాలించిన కరీంనగర్ అసెంబ్లీ.. 2009 సాధారణ ఎన్నికల సమయంలో బీసీల చేతిలోకి వెళ్లింది. ఆ ఎన్నికల సమయంలో బీసీ నినాదం తెరపైకి రావడంతో.. వెలమ సామాజిక వర్గం వెనక్కి నెట్టబడింది. 60 వేల ఓటర్లకు పైగాఉన్న మున్నూరు కాపు సామాజికవర్గం వైపు ఆయా పార్టీలు దృష్టి సారించాయి. ఒక్కసారిగా సమీకరణాలు మారడంతో.. అన్ని రాజకీయ పార్టీలు మున్నూరు కాపులకే టికెట్లు కేటాయించాయి. బీఆర్ఎస్ నుంచి మంత్రి గుంగల కమలాకర్, బీజేపీ నుంచి బండిసంజయ్‌కుమార్, కాంగ్రెస్ నుంచి బొమ్మకల్ సర్పంచ్ పురుమళ్ల శ్రీనివాస్‌ను బరిలో ఉన్నారు. దీంతో కరీంనగర్‌లో ఈ ముగ్గురి మధ్య త్రిముఖ పోరు నెలకొంది.

బీఆర్ఎస్ నుంచి గంగుల కమలార్..

2000 నుంచి 2005లో కరీంనగర్ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా రాజకీయాల్లోకి వచ్చిన గంగుల కమలార్, టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా పని చేశాడు. 2006, 2007లో టీడీపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. 2009లో అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీడీపీకి రాజీనామా చేసి 2013లో టీఆర్ఎస్‌లో చేరారు. 2014లో జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌పై 24,000వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. 2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో భాగంగా పోటీ చేసి 14,000 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో మరోసారి బండి సంజయ్‌పై విజయం సాధించారు. 2019 సెప్టెంబరు 8న బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

బీజేపీ నుంచి బండి సంజయ్‌కుమార్..

2005లో కరీంనగర్ 48వ డివిజన్ కార్పొరేటర్‌గా బండి సంజయ్ ఎన్నికయ్యారు. 2014, 2018లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే రెండు ఎన్నికలలో ఓటమి చెందారు. 2019లో కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ తరపున పోటీ చేసి 89,508 ఓట్లతో గెలుపొందారు. ఆ తరువాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. 4 జూలై 2023న రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి వైదొలిగారు. ప్రస్తుతం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

కాంగ్రెస్ నుంచి పురుమళ్ల శ్రీనివాస్

కాంగ్రెస్ నుంచి పురుమల్ల శ్రీనివాస్ బరిలో దిగారు. బొమ్మకల్ గ్రామ సర్పంచ్‌గా చేసిన అనుభవంతో పాటు కరీంనగర్ మండల జడ్పీటీసీగా తన సతీమణిని గెలిపించుకున్న పురుమల్ల ఈ సారి అసెంబ్లీకి మొదటిసారి తలపడుతున్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులుగా తలపడుతుండడంతో ఎవరి వైపు కాపు కాస్తారనేది ఆసక్తికరంగా మారింది.

ఆరుగ్యారెంటీలు నమ్మి.. ప్రజలు ఆగం కావొద్దు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్



మాట్లాడుతున్న రసమయి బాలకిషన్

నవతెలంగాణ తిమ్మాపూర్ : ఆరు గ్యారెంటీల పేరుతో దొంగ మాటలు చెప్పి ఊర్లలోకి వస్తున్న పగటి బిచ్చగాళ్ల మాటలు నమ్మి ప్రజలు ఆగం కావొద్దని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కతిక సారథి చైర్మన్,బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని మక్తపల్లి, నల్లగొండ, సాహెబ్‌పల్లి, బాలయ్యపల్లి, కొత్తపల్లి, ఇందిరానగర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లో మంగళ వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నల్లగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 30 మంది బీఆర్ఎస్ లో చేరగా ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి తుమ్మనపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గాండ్ల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, దన్నమనేని శోభా నర్సింగరావు, కాటిక వినోద, మేడి అంజయ్య, రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డి, ఎంపీటీసీలు కొత్త తిరుపతి రెడ్డి, పద్మ, కనకయ్య, ఉప సర్పంచ్లు పారుపల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.

మున్నూరుకాపులే నాబలం బలగం

- నా కులస్థల కోసం రక్షకుడిగా సేవకుడిగా పనిచేస్తా..
- మంత్రి గంగుల కమలాకర్



పాల్గొన్న మున్నూరు కాపులు



అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ- కరీంనగర్ : మున్నూరు కాపులే నాధైర్యం ..నాబలం.. బలగమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నగరంలోని రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపుల కోసం తన జీవితాంతం రక్తందారపోసి వారి ఎదుగదలకు అభివృద్ధికి ఎళ్లవేళాల కృషి చేస్తానని తెలిపారు. వారి కోసం జీవితాంతం రక్షకుడిగా సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏ బీసీని మూడు సార్లు గెలిపించినా దాఖాలాలు లేవని , మున్నూరు కాపు బిడ్డగా తనను మూడుసార్లు గెలిపించిన కాపులకు, అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. మున్నూరు కాపులను చీల్చేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. నాలుగవసారి గెలిస్తే అసెంబ్లీలో గంగుల పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ బీజేపీలో అధికారంలోకి వచ్చింది లేదు పోయింది లేదు ఆ పార్టీలకు మీ విలువైన ఓటు వేసి వృథా చేయొద్దు అన్నారు. అనంతరం తెలంగాణ మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మున్నూరుకాపు సంఘాలను ఏకతాటి పైకి తీసుకచ్చిన ఘనత మంత్రి గంగుల కమలాకర్‌దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొమ్మ రాధాకష్ణ, జిల్లా మాజీ అధ్యక్షులు తోట సత్యనారాయణ, జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, నగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కర్ర రాజశేఖర్, మున్నూరుకాపుల పాల్గొన్నారు.

మంత్రి గంగుల, గజ్జల కాంతంపై ఫిర్యాదు



జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ పై తెలంగాణ మైనార్టీఫోరం ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సమితి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబీర్ అలీ మాట్లాడారు. ఈనెల 4న తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ,తెలంగాణ ప్రజా ఆశీర్వాద సభలో జేఏసీ చైర్మన్ గజ్జలకాంతం మాట్లాడుతూ గంగుల కమలాకర్ ఆ సమావేశానికి ఆహ్వానించడానికి మంత్రి వద్దకు వెళ్ళినప్పుడు, తెలంగాణలో ఉన్న తురకలను అనుచితంగా మాట్లాడి ఎందుకు నీ వెంట తిప్పుకుంటున్నావని ముస్లిం మైనార్టీలను అవమానపరిచారని గజ్జల కాంతం మీటింగ్‌లో బహిరంగంగా చెప్పినట్లు తెలిపారు. హైకోర్టులో కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సమితి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబీర్ అలీ, తెలంగాణ మైనారిటీ ఫోరం సభ్యులు మొహమ్మద్ గయాస్ ఖాన్, తెలంగాణ బీసీ సంక్షేమ సమితి హుజురాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్ , న్యాయవాది కొత్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అనిత రాజీనామా.



ఇక్కుర్తి అనిత

నవతెలంగాణ-గన్నేరువరం: కాంగ్రెస్ పార్టీ గన్నేరువరం గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలుగా ఇటివల ఎన్నికైన ఇక్కుర్తి అనిత మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. తన ఆరోగ్యం సహకరించకపోవడం, వ్యక్తిగత కారణాల వలన తన పదవికి న్యాయం చేయలేకపోతున్నందున రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన


సన్మానిస్తున్న సిటీజేన్స్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి వయోవృద్ధుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, 80 ఏండ్లు పైబడిన వారు ఇంటి వద్దే ఓటు వేసే సౌకర్యం జిల్లా ఎన్నికల అధికారులు కల్పించారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు వృద్ధులు, వికలాం గులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సతీశ్ రాజ్, నాయకులు మానాల కిషన్, ఎండీ. ఎక్బాల్, ఎండీ యాకూబ్ హుస్సేన్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, సైఫోద్దీన్, లక్ష్మీ నారాయణ, మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


దివ్యాంగులతో సహపంక్తి భోజనాలు చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ-గంగాధర

దేశంలో దివ్యాంగులకు ఎక్కువ మొత్తంలో పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకెరవిశంకర్ అన్నారు. గంగాధర మండలం మధురానగర్ వీఏఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దివ్యాం గుల ఆత్మీయ సమ్మేళనంలో సుంకె పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ.4016 పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేస్తే పథకాలను వారికి వివరించారు. కార్యక్రమంలో బోయినపల్లి ఎంపీపీ వేణుగోపాల్, గంగాధర, రామడుగు, బోయినపల్లి, చొప్పదండి, కొడిమ్యాల, మల్యాల మండలాల దివ్యాంగులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అర్హులందరికీ అందేలా చూస్తా

కాంగ్రెస్ హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ బాబు


కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రణవ్ బాబుకు తిలకం దిద్దుతున్న మహిళ

నవతెలంగాణ-వీణవంక

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అర్హులందరికీ అందేలా చూస్తానని, కాంగ్రెస్ హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ బాబు అన్నారు. వీణవంక మండలంలోని నర్సింగాపూర్, వల్బాపూర్, కనపర్తి, బేతిగల్ గ్రామాల్లో ఆయన మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే పథకాలను ఓటర్లకు వివరించారు. ప్రతీ మండలంలో యువత ఉద్యోగాల కోసం డిజిటల్ లైబ్రరీలను సొంత డబ్బులతో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. పలు గ్రామాల్లోని యువకులు కాంగ్రెస్ చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, కొమ్మిడి రాకేశ్‌రెడ్డి, చింతల శ్యామ్ సుందర్‌రెడ్డి, వల్బాపూర్ ఎంపీటీసీ జీడి దేవేందర్, సాయి పాల్‌రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, సమ్మిరెడ్డి, కర్ర భగవాన్‌రెడ్డి, సాహెబ్ హుస్సేన్, సురేందర్‌రెడ్డి, అనిల్ రెడ్డి, గట్టయ్య, మధూకర్ రెడ్డి, వెంకన్న, గూడెపు సారంగపాణి, చొక్కారావు, కిషన్ రావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు దాఖలు చేసిన జీవన్‌రెడ్డి



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్సీ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు కొండగట్టు ఆంజనేయస్వామికి పూజలు చేశారు. అనంతరం ముడుపు కట్టారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుంచి కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. 40 ఏండ్లుగా జీవన్‌రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు చేశారని చెప్పారు. ఎన్నో పదవులు వచ్చినా వొదులుకొని జగిత్యాల ప్రజల మధ్యనే ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సీనియర్ బేస్ బాల్ క్రీడాకారుల ఎంపిక

బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా తిరుపతి

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :సీనియర్ బేస్ బాల్ ఆటలో ఎంపికలు జరుగుతు న్నాయని అర్హులైన క్రీడా కారులు దరఖాస్తు చేసుకోవాలని బేస్ బాల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు దప్ప తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 9న మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో సీనియర్ బేస్ బాల్ సెలక్షన్ ట్రయల్ ఉన్నాయని, జిల్లా పరిధిలోని అర్హులైన సీనియర్ బేస్ బాల్ క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఈ నెల 8న జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి ఎంపిక కోసం ఏర్పాట్లు చేశామని క్రీడాకారులు వారి ఆధార్‌కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాల టౌన్

జగిత్యాలరూరల్ మండలం అంతర్గాం వడ్డెర కాలనీకి చెందిన అల్లేపు గంగారాం మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళ వారం పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గంగి పెల్లి రవి నానమ్మ గంగి పెల్లి బుచ్చి రాజమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీసీ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా బొల్లం సతీష్ కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

బీసీ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థిగా బొల్లం సతీష్‌కుమార్ బుధవారం జగిత్యాల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. జాతీయ అధ్యక్షుడు పాలోజీ రామ కృష్ణ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న బొల్లం సతీష్‌కుమార్ జగిత్యాల అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.

3 నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ నియోజకవర్గంలో నాల్గో రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ తరపు ఆయన మద్దతు దారుడు సిరాజ్ హుస్సేన్, నామినేషన్ దాఖలు చేశారు. శ్రీనగర్ కాలనీకి చెందిన జనశక్తి పార్టీ తరపున బండి శ్రీనివాస్ నామినేషన్ వేశారు. కాపువాడకు చెందిన స్వతంత్ర అభ్యర్థిగా శ్రీరాముల వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు చేశారు. నేడు బీఆర్ఎస్‌పార్టీ తరపున మంత్రి గంగుల కమలాకర్ నామినేషన్ వేయనున్నారు.

హుజురాబాద్‌లో ఐదు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ శాసనసభ నియోజక వర్గానికి మంగళవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్. రాజు తెలిపారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ తరపున ఆయన సోదరుడు ఈటల భద్రయ్య, ఈటెల జమున రెడ్డి తరపున ఈటల రాజేందర్ సోదరుడు ఈటల సమ్మయ్య, ధర్మ సమాజ పార్టీ తరపున చిలువేరి రమేష్, బిసాడి ముకుంద రావు యూసీపీఆర్ (ఎంఎల్) పార్టీ అభ్యర్థిగా, సిలీవేరు శ్రీకాంత్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 13 నామినేషన్లు దాఖలు చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన బిజెపి నాయకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం తక్కలపల్లి గ్రామ పంచాయతీ ఆరో వార్డు మెంబర్, బీజేపీ మండల కార్యదర్శి వెంకటేష్, బాలపల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు మెడపట్ల మల్లేష్, బిజెపి నాయకులు గుంటి రమేష్ బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన జగిత్యాల జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, నాయకులు బాలే శంకర్, ఆనంద్‌రావు, మ్యాకల పవన్, తాజొద్దీన్, నక్క గంగాధర్, ప్రవీణ్ రావు, రొట్ల రాజేష్, బోల్లే గంగాధర్ పాల్గొన్నారు.

ఏకమైన ముగ్గురు కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కోరుట్ల


మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకమై ప్రచారం ప్రారంభించారు. నాయకులు కోమిరెడ్డి కరంచంద్, సుజిత్‌రావులను పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

సాయిబాబా ఆలయ ఈవోగా వడ్లూరి అనూష

నవతెలంగాణ- కోరుట్ల


బాధ్యతలు స్వీకరిస్తున్న అధికారి

పట్టణంలోని సాయిబాబా ఆలయ ఈవోగా శ్రీ దుబ్బ రాజ రాజేశ్వరస్వామి ఆలయ కార్య నిర్వాణాధికారి వడ్లూరి అనూష అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు నాగ భూషణం, మహేష్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటికీ ప్రచారం


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- కొడిమ్యాల

మండలంలోని రాంసాగర్ గ్రామంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మనేని రాజ నర్సింగరావు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మల్లాపూర్


పరామర్శిస్తున్న నాయకులు

బీజేపీలో చురుకైన యువ నాయకుడిగా సేవలందించి ఇటీవల అనారోగ్యంతో మృతి ముత్యాల రాకేష్ కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నవీన్‌లు మంగళవారం పరామర్శించారు. యువ నాయకుడిగా పార్టీకి సేవలందించిన రాకేష్ మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు సత్యనా రాయణ గౌడ్, మండల కన్వీనర్ గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ తదితరులున్నారు.

బిజెపి మండల పార్టీ కన్వీనర్‌గా శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మల్లాపూర్

బీజేపీ మండల కన్వీనర్‌గా సీనియర్ నాయకుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం నియమితులయ్యారు. ఈ మెరకు జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నవీన్ స్వయంగా ఇంటికి వెళ్లి శ్రీనివాస్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకం ఉంచి మండల కన్వీనర్‌గా నియమించి నందుకు నిజామాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అరవింద్, జిల్లా మండల బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్, సోమారెడ్డి, ఎర్రలక్ష్మి, అంజమ్మ, బండిస్వామిగౌడ్, నవీన్ గౌడ్, తొట్ల నరేష్, శరత్ ఉన్నారు.